Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : P.O. Box : 2, Old Dairy Form (Po)
VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.


RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 12 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 ఫిబ్రవరి 1-15 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

## రక్షకుడు




ప్రియమైన దేవుని వారలారా!

రక్షకుడు అనుమాట యేసు అను పదానికి ప్రతిరూపమని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తును రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారనుటలో ఎటువంటి సందేహము లేదు. రక్షకుడు అనిపించుకొనుటకు లోకంలో ఎవరికైనా ఎన్నో అర్హతలు ఉంటేనేగాని మనం నమ్మం. కాబట్టి మనం ఎవర్నైనా రక్షకునిగా అంగీకరించాలంటే ఆయా అర్హతలున్నవా లేవా అని పరిశీలించి చూస్తాం. ఉంటే నమ్ముతాం.. లేకపోతే తృణీకరించుటకు సందేహించం! ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి ఆయన రక్షకుడని బైబిలు ప్రకటించుటను గూర్చి కొంతైనా పరిశీలించి వివరించుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశము. మీరును మీ మీ అభిప్రాయాలను తెలపాలని ఆశిస్తున్నాం.

యేసు అను మాటకు అర్థం రక్షకుడని బైబిలునందు చూస్తాం. దాని వివరణ కూడా అక్కడే గలదు. అదేదనగా...

**★ తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు (రక్షకుడని) అను పేరు పెట్టుదువనెను.**

పరిశుద్ధాత్మ వలన గర్భవతియైన కన్యమరియకు ఆ పేరును గూర్చి దేవదూతచే చెప్పబడినట్లును, అందువలన ఆమె తనకు జన్మించిన శిశువుకు యేసు అను పేరు పెట్టినట్లును మనం బైబిలునందు చూస్తాం. యేసు అనగా రక్షకుడని, తనవారిని వారి పాపాలనుండి

*2లో..*

## టూకీగా...



**అవిశ్వాసతీర్మాణం ప్రవేశపెడతాం : కెసిఆర్**



**కూల్‌గా సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్తున్న కిరణ కుమార్ రెడ్డి**

**మేం సహకరించం తీర్మాణం ఎప్పుడు పెట్టాలో మాకు తెలుసు : చంద్రబాబు**



**వైయస్ఆర్ సంక్షేమ పథాకాలను ఆపితే సహించం : జగన్**




## 'మెగా' విలీనం


- పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం
- రానున్న ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటా..!
- వైయస్ జగన్ పార్టీ సభకు ధీటుగా విలీన సభ
- కాంగ్రెస్‌లో చిరు భవిష్యత్తు చూడాల్సిందే!



**North East West South**


### విదేశాల్లో నల్లధనం దాచుకున్న వారి వివరాలు బయటపెట్టలేం : ప్రధాని





### దేశంలో అత్యంత బలహీన ప్రధాని మన్మోహనే : అధ్వాని

### భారత్ చంద్రయానం అమెరికాతో..!



అమెరికాతో కలిసి చంద్రుడిపైకి మరో యాత్ర నిర్వహించనున్నట్లు భారత్ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రకటించింది. ఈ ఉమ్మడి ఒప్పందం ప్రకారం... చంద్రుడి కక్ష్యలోకి ఇస్రో పంపించే ఉపగ్రహం, చంద్రుడి ఉపరితలంపైకి జేపీఎల్ పంపించే రోబోటిక్ ల్యాండర్/ రోవర్ నుంచి సంకేతాలను అందుకుని భూమి పైకి అందజేస్తుంది. దీనిని 2016లో ప్రయోగించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కోసం భారత్ రూ. 684 కోట్లు వెచ్చించనుంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ఒబామా ఇండియా పర్యటనలో కుదిరిన ఒప్పందాల మేరకు ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు.


### ముషారఫ్ అరెస్టుకు ఆదేశం



మాజీ ప్రధాని బెనజీర్ బుట్టో హత్యకేసులో పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌ను నిందితుడిగా గుర్తించడంతో రావల్పిండిలోని ఉగ్రవాద వ్యతిరేక కోర్టు అరెస్టు చేయాలని నిర్ణయించింది. ముషారఫ్‌పై బెయిల్‌కు వీల్లేని నిర్బంధాజ్ఞాపత్రాన్ని (అరెస్టు వారెంటు)ను జారీ చేసింది. బేనజీర్ హత్య వెనక కుట్ర దాగి ఉందనీ, ఆమెకు సరైన భద్రతాఏర్పాట్లు చేయడంలో ముషారఫ్ విఫలమయ్యారని సమాఖ్య దర్యాప్తు సంస్థ (ఎఫ్.ఐ.ఎ.) అభియోగ పత్రంలో ఆరోపించింది.




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి...)

రక్షించేవాడని తెలుసుకున్నాం. యేసు పాపాలనుండి మాత్రమే రక్షించువారా! లేక అన్ని విధాలా మానవులను రక్షింప సమర్ధులా అని లేఖనాలను (బైబిలును) పరిశోధిస్తే ఆయన అన్నివిధాలా రక్షింప సమర్ధులేయని సుళువుగానే గ్రహించవచ్చు సుమా!

**★ దేవోక్తులు యూదుల పరము చేయబడెనని...**

బైబిలునందు కనబడ్తుంది. సువార్తలో ఒక చోట యేసుక్రీస్తు ఒక పాపిని క్షమిస్తే ఆనాటి పండితులు, శాస్త్రులు ఆయనను ఖండిస్తూ... పాపాలను తీసివేయు అధికారం దేవునికి మాత్రమే ఉందని ఆయనతోచెప్తూ నీవలా అనుటవల్ల నిన్ను నీవే దేవునితో సమానునిగా చేసుకొని దేవదూషణ చేయుచున్నావని ఆయనను తప్పుపట్టుటకు యత్నం చేసినట్లును లేఖనాలు కనబరుస్తున్నాయి. వారి మాటల్లోను ఒక సత్యం మనల్ని కూడా ఒప్పింపజేస్తుంది. అదేదనగా పాపాల్ని క్షమించుటకు అధికారం ఒక దేవునికి మాత్రమే ఉ ఒదన్నది. తనను విభేదించిన శాస్త్రులను ప్రభువేమన్నారో చూద్దాం...

**★ అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి** (యేసు అలా పిలవబడ్డారు) **అధికారం కలదని మీరు తెలుసుకొనవలెను.**

లేఖనాలను కలిగియున్న శాస్త్రులును పరిసయ్యులును వాటినే సరిగా పరిశోధించక పోవుటవలననే వారు అందున్న క్రీస్తును ఎరుగని వారుగా వున్నారని ఆనాడే యేసుక్రీస్తు వారితో పలికినట్లు బైబిల్‌లో వ్రాయబడినది. వారు ఆయనను ఆచార ప్రకారం రాళ్ళతో కొట్టుదమని చెప్పినప్పుడు ఆయన వారిని ఇలా ప్రశ్నించారు...

**★ నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి** (దేవుడు) **ప్రతిష్ఠచేసి యీ లోకములోకి పంపినవానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?...**

ప్రియులారా! అంత ఖచ్చితంగా ఆయన ఆనాడే తనను విభేదించు వారిని ప్రశ్నించినట్లు అనేక వచనాలు బైబిల్‌లో చూస్తాము. ఆనాటి నుండి నేటి వరకు చరిత్రలో సంచలనాలకు మారు పేరే మన ప్రభువైన యేసుక్రీస్తని తెలియనిదెవ్వరికి? ఆలోచించాలి! యేసు క్రీస్తుని 'రక్షకుడు' అని వర్ణించుటకు గల కారణలెన్నో ఉన్నను కొన్నిటిని టూకిగా తెలుసుకుందాం! మనం ఎవర్నైనా రక్షకుడు అని నమ్మాలంటే కనీసం ఈ క్రింది అర్హతలు ఉండాలో లేదో మీరూ ఆలోచించండి!

(1) బలవంతుడై వుండాలి (2) నిత్యము జీవించువాడై వుండాలి (3) తండ్రి, తల్లి ఇరువురి లక్షణాలు సంపూర్ణంగా కలిగి వుండాలి (4) ఆరోగ్య ప్రధాతై వుండాలి (5) మన మనసెరిగినవాడై వుండాలి (6) అందరిని సమదృష్టితో చూచేవాడైవుండాలి (7) అంతటా అన్నిటా వుండువాడై ఆశ్చర్యకారకుడవాలి (8) ఆలోచనలకే కర్త ఆయనై వుండాలి (9) సమాధానమివ్వగలవాడై వుండాలి.

మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలోను సువార్త ప్రకటించు దినాల్లోను పై లక్షణాలన్నియు సంపూర్ణంగా అగుపర్చినట్లు బైబిల్లో స్పష్టంగా చదువగలం. పైన చెప్పబడిన ప్రతీ విషయంలోను మన ప్రభువైన యేసుక్రీస్తు సంపూర్ణత అగుపరచినట్లు బైబిల్లో ప్రస్ఫుటంగా చూస్తాం. లోకంలో ఎందరున్ననూ అందు ప్రభువైన యేసుక్రీస్తుకున్న స్థానం ప్రత్యేకమైనదని మనకు తెలును. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను మానవత్వంలో చూపిన మహామనీషి ఆయన. ఆయనపై ఎవరెన్ని విమర్శలు చేసినను అవన్నియును దూది పింజల్లా ఎగిరిపోవుట మనం చూస్తూనే ఉన్నాం, ఇకముందూ చూస్తూనే ఉంటాం. ఆయన పై వచ్చినన్ని విమర్శలు వేరెవ్వరిపైనా రాలేదని మనకు తెలుసు. ఆయన అత్యున్నతంగా జీవించుటవలననే గదా అవన్నియు నిలువలేక పోయాయి. అందువల్ల నాటి నుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక మంది యేసుక్రీస్తుని స్వరక్షకునిగా నమ్ముకున్నారు. ఈ యుగాంతం వరకు నమ్ముతూనే ఉంటారు. తాము నమ్మిన ఆయనను అనేకులకు ప్రకటిస్తూనే ఉంటారు. అది క్రీస్తు శిష్యులుగా వారి ధర్మం. అది వారికి ఆయనచే అప్పగించబడిన పని. ఆ పనిని సక్రమంగా చేయువారిని దేవుని జతపనివారని బైబిలంటుంది. అట్టి దేవుని జతపనివారలుగా ఉన్న అనేక మందిలో మేము ఒకరమైనందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఆ పనిలో పాఠకులైన మిమ్మల్ని కూడా సహదాసులుగానే మేము భావిస్తున్నాం. దేవుని జ్ఞానాన్ని సంపూర్ణంగా ఎరుగుతున్న కొలది లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడని సులువుగా బోధించగలం. దేవుని సేవ చేయునప్పుడు ఎన్నో విమర్శలు, తర్కవితర్కాలు ఎదురవవచ్చు. వాటికి వెరవక దేవునికి మహిమ తెచ్చే విధంగా మన బ్రతుకుతో బదులిస్తూ జీవించాల్సిన అవసరత క్రైస్తవులందరికి ఉంది. కాబట్టి సేవకులన్న ప్రతి వారు స్వపరీక్ష చేసుకుంటూనే దేవుని సేవలో ముందుకు సాగాలి. ఒకవేళ ఏవైనా లోటుపాట్లుంటే దేవుని ఎదుట క్షమించమంటూ ప్రార్థించి సరిచేసుకోవాలి. అందుకు తగిన జ్ఞానాన్ని, ఆలోచనలను దేవుడు తన్ను అడుగువారందరికి దయచేస్తునే ఉంటారన్న బైబిలు మాటను బట్టి 'దేవునికి స్తోత్రము'. – ఆమెన్

## నూతన వధూవరులకు అభినందనలు



నూతన వధూవరులు జె.ఎం.కె. ప్రసాద్ , రామలక్ష్మి (ఎస్తేరు)

ప్రభువునందు ప్రియులు, క్రైస్తవనాడు ఎ.పి. మార్కెటింగ్ ఇన్‌చార్జ్ అయిన బ్రదర్ వి. అబ్రహాము గారి కుమార్తె వివాహాన్ని దిగ్విజయంగా జరిగించిన 'దేవునికి స్తోత్రములు' చెల్లిస్తూ ... నూతన వధూవరులకు అభినందనలు తెలియజేస్తున్నాం.

- క్రైస్తవనాడు స్టాఫ్

<u>లోకోక్తి :</u> గెలవాలంటే ఓటమికి కారణం తెలియాలి. - జవహర్‌లాల్ నెహ్రూ

## బాల్యంనుంచి యవ్వనంలోకి కుమారి గ్రేసి



*<u>మల్కాపురం, విశాఖపట్నం :</u>* బ్రదర్ జోసెఫ్ అబ్దుల్, రోజి దంపతులను గూర్చి స్థానికంగానున్న కాపర్లు పరిచర్యకు సహకారులుగా చెప్తుంటారు. వారి కుమార్తె గ్రేసి రజస్వల కార్యక్రమాన్ని అనేకమంది సేవకుల చెంత జరిగించారు జోసెఫ్ అబ్దుల్ దంపతులు. రాబోవు దినాల్లో తన బిడ్డ దైవికంగా ఎదుగుతూ సేవలో అనేకులకు ఆధరణగా ఉండాలన్నదే తమ కోరికని వారు చెప్పారు. అందుకనుగుణంగానే నాటి కూటమిలో కాపర్లు వాక్యమందించి ప్రార్థించారు. బ్రదర్ జోసెఫ్ అబ్దుల్ దంపతులు గతంలో చేసినట్లు ప్రభువు కార్యాలను రాబోవు దినాల్లో మరింత బలంగా చేయాలని వారందరూ ఆకాంక్షించారు. యవ్వన బిడ్డలు బలవంతుడైన దేవుని చేతిలో బాణాలుగా వాడబడాలన్న వాక్యాన్ని బట్టి ఆ బిడ్డ కొరకు ప్రార్థించాలని క్రైస్తవనాడు కోరుతుంది.




**Katta Jacob Raju**
State President, Political Wing
All Christian Rights A.P
United Council , Hyd.

మెదక్, జంటనగర వాసులకు
క్రైస్తవనాడు పేపరు మరింత
అందుబాటులోకి వస్తున్నందుకు
అభినందనలు
తెలియజేస్తున్నాం.



**G. John**
Christian Rights Protection forum,Hyd.


## వాగ్దానాల్లో ముందంజ! నేరవేర్చుటలో వెనుకంజ?

మీరిట్టి కోవలో ఉన్నారేమో? సరిచూచుకోండి... ఉంటే సరిచేసుకోండి!

క్రైస్తవులు ఇలా ఉండరాదంటోంది బైబిలు. జాగ్రత్త! దేవుని వాక్యానికి వ్యతిరేకులుగా ఉండొద్దు. వాగ్దానాలు చేసి నెరవేర్చుటలో వెనుకంజ వేసినవారు లేఖనాలకు వ్యతిరేకులై తమ బ్రతుకుల్లో పొందాల్సిన దేవుని ఆశీర్వాదాలను పాగొట్టుకున్నట్లే! అందువల్ల వాగ్దానాలు చేసే ముందే ఆలోచించుకోండి.


విశాఖలో
దెయ్యాలను
వెళ్లగొడుతున్న
పాస్టర్?
మార్చి సంచికలో...

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 5 సంచిక : 12 1-15 ఫిబ్రవరి, 2011

# కొత్తనేల... మంచి విత్తనం!

ప్రతి విద్యార్థికి స్కూలు జీవితమే భావిజీవితానికి సోపానం. బాల్యం నుంచి భావిజీవితానికి బీజం పడేదిప్పుడే. కొందరు కాలేజీలకు, ఇంకొందరు డిప్లొమా కోర్సులకు ఇలా ఎవరి సానుకూలతను బట్టి వారికి అనుకూలమయ్యే వాటిని ఎంచుకుంటారు. వాటిని కొనసాగించుటకు వారి తలిదండ్రుల ఆలోచనా విధానాలను బట్టి ముందుకెళ్తుంటారు. పిల్లల ఆలోచనలకు విలువిచ్చే కుటుంబీకులూ లేకపోలేదు. ఏదేమైనా పిల్లల భావిజీవితాలకు బంగారు బాటలు వేయాల్సింది ఇక్కడేనన్నది సాధారణంగా అందరూ ఎరిగిందే. విద్యార్థుల హృదయాలు ఆ సమయాల్లో ఓ క్రొత్తనేలగా మనం భావించాలి. మంచి విత్తనం విత్తాలి. విత్తనం వేసేటప్పుడు రైతు నేలపై ఎంతో శ్రద్ధ కన్నరుస్తాడు. లేకుంటే పంట దిగుబడిరాదు. అలాగే ప్రతి విద్యార్థి హృదయాన్ని ఓ కొత్తనేలగా భావించి మంచి విత్తనం వేయాలి. ఆ విత్తనానికి ఎరువుగా జీవితం ఎంతగొప్పదో తెలపాలి. మరలా రానిదీ జీవితమని చెప్పాలి. దీన్ని ఆనందంగా ఆహ్లాదంగా తోటి వారికెంతో సంతోషానందాలను కలిగించేదిగా మలచుకొనేట్లు తెలియజేయాలి. జీవితంలోగల ఒడిదుడుకులను ఎలా అధిగమించాలో నేర్పుట విద్యార్థి దశనుంచే మొదలుపెట్టాలి. అందుకు సులువైన మార్గం ఆధ్యాత్మికతే. చిన్ననాట నుంచే దాన్ని అలవర్చాలి. ఇది బైబిలు ద్వారా ఈ లోకానికి దేవుడు తెలిపిన నిత్యసత్యం. దాన్నిననుసరించుట మేలే చేస్తుంది గాని ఎట్టిపరిస్థితిల్లోనూ కీడు చెయ్యదని ఘంటాపథంగా చెప్పొచ్చు. దేవుని మాట ఎంటో చదవండి...

**★ బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు వృద్ధుడైనప్పుడును దానినుండి తొలగిపోడు. (సామె 22:6)**

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

**లోకోక్తి :** అణచివేతకు, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడటానికి మానవుడు చేపట్టిన అతి శక్తివంతమైన అయుధం పత్రికారచన

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 82

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

మనిషిని దేవుడే నిర్మించాడని ఆధ్యాత్మికులు నమ్ముతుంటారు. క్రైస్తవుల్లో అందరూ దీనిని అంగీకరిస్తారు. దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున నిర్మించాడని క్రైస్తవులు బోధిస్తారు. దేవుని స్వరూపం మనకు తెలియదు. చూడలేదు కూడా. ఒకవేళ ఎవరైనా దేవునిని చూచానంటే అది ముమ్మాటికి అబద్ధం. అది బ్రతకనేర్చిన తనం.

కొందరు నాస్థికులు 'దేవునికి స్వరూపం లేదని అంటారు గదా మరి దేవుడు మనిషి అవయవాలను ఎలా నిర్మించాడు?' మనిషి నిర్మించబడక మునుపు దేవుని యొద్ద మనిషి స్వరూపం పోలినవారు ఎవరైనా ఉన్నారా? లేక దేవుడే మనిషి రూపంలో ఉన్నాడా? ఇలా అనేక ప్రశ్నలతో ఆస్థికులను కలవరపరుస్తుంటారు. కొందరు వీటికి సమాధానం చెప్పుటకు పూనుకున్నా ఎక్కడోదగ్గర బోల్తాపడతారు. మరి పైన పేర్కొన్న ప్రశ్నలకు సమాధానం ఇచ్చేది ఎవరు? వీటికి సమాధానం చెప్పేది నిజదేవుని తెలుసుకొన్న క్రైస్తవులేనన్నది నా నమ్మకం. ఎందుకంటే అన్ని ప్రశ్నలకు జవాబు చెప్పే దేవుని దివ్యజ్ఞానం క్రైస్తవుల దగ్గరే ఉన్నదనుట నిర్వివాదాంశం. ఆ దేవుని దివ్యజ్ఞానమే ఓ గ్రంథముగా బైబిల్ రూపాన మన చెంత ఉన్నది. అందున్న దేవుని జ్ఞానం మన హృదయాల్లో నిండాలి. అప్పుడే ఎటువంటి ప్రశ్నలకైనా సులువుగా సమాధానం చెప్పగలం.

మనిషి శిశువుగా జన్మించినప్పుడు పలు రూపాలలో పుడుతున్నారన్నది మనకు తెలిసిన విషయమే. ఆ శిశువు పుట్టుకకు 9 నెలల ముందు ఒక కణంగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. ఒక చిన్న సూక్ష్మ కణం 9 నెలల తర్వాత ఒక శిశువుగా అభివృద్ధి చెందుట చూస్తున్నాం. అది సంభ్రమాశ్చర్యం. ఆ 9 నెలల కాలవ్యవధిలో తల్లి గర్భంలో ఏం జరిగివుంటుంది?! ఆలోచించడానికి మన మేధాశక్తి చాలదు గాని తన కిష్టుడైన వానిచే దేవుడే తన గ్రంథమందు తెలియజేస్తున్నారు..

**★ తల్లిగర్భమునుండి నన్ను ఉద్భవింపజేసినవాడవు నీవే.**

చూచారుగా! పై దేవుని మాటను బట్టి తల్లిగర్భములో శిశువును ఉద్భవింపచేసేది ఆయనేనని తెలుసుకుంటున్నాం. అంటే తల్లి గర్భంలో ఎవరూ ఏ ప్రయోగమూ చేయకుండానే శిశువు దేవుని వలన తయారౌతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే మనిషి ఎన్ని ప్రయోగాలు చేసినా తల్లి గర్భంలో శిశువు కణంగా ఉద్భవించిన రోజు, నిమిషం, సెకను వంటి సమయాసమయాలు ఎరుగలేకున్నాం. మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాడే గాని పూర్తి వివరాలు తెలుసుకోలేకపోతున్నాడు. దానిక్కారణం.. తల్లిగర్భం బాహ్యప్రపంచం కాదు కాబట్టి! కంటికి కన్పడే ప్రపంచంలోనే ఎన్నో విషయాలను తెలుసుకోలేకపోతున్నాడు. అటువంటిది తల్లి గర్భంలో జరిగే మర్మగర్భ విషయాలను ఎలా తెలుసుకోగలడు? ఆలోచించాలి! అయినా తెలుసుకొనుటకు బహు తాపత్రయపడుతున్నాడు. తల్లిగర్భంలో శిశువు నిర్మాణమయ్యే సమయాసమయాలు చూచాయగా చెపుతున్నాడే గాని కచ్చితంగా చెప్పుటలేదు. ఇంకెప్పటికి తెలుసుకుంటారోనన్నది ఆ దేవునికే ఎరుక!

పై వివరణ చదివారుగా.. అర్థమైందనుకుంటున్నాను. ఇక చివరి ఘట్టంలోకి వచ్చేసాం.

మనిషి అవయవాలు దేవుడు ఎలా నిర్మించారు?

మనిషి దేవుని కుమారుడని బైబిలు గ్రంథంలో వ్రాయబడింది. అంటే దేవునికి భూమ్మీద పుట్టిన ప్రతి ఒక్కరు కుమారులేనన్నది ఎరుగుటయే అందరికీ ఆశీర్వాదం. సామాన్యులైన వారే తమ బిడ్డలను ఎంతో చక్కగా అలంకరించుకొనుట చూడగలుగుతున్నాం. అటువంటప్పుడు దేవుడు మనల్ని మరింత చక్కగా నిర్మించరా? అట్లనరాదు. దేవుడు కూడా మనల్ని అందంగా రూపించుటకు మనలో ప్రతి అవయవం మనకు ఉపయోగపడే రీతిన వాటి వాటి స్థానాలలో ఉంచారన్నది గుర్తించాలి. కొందరిలో కొద్దిపాటి లోటులుండొచ్చు. అట్టివారికి ఏ లోపాలులేనివారు సహాయకులౌతారన్నదే దేవుని ముఖ్యోద్ధేశమేమో! ఆ విధంగానైనా ఒకరిపై ఒకరు ప్రేమను కనపర్చుకోగలరన్నది దేవుని నమ్మకమేమో!! ఇక మన శరీరంలో ఏ అవయవం పోగొట్టుకొన్నా దానిని తిరిగి తీసుకురాలేము. ఆ అవయవం చేసిన పనులు ఇంకో అవయవం చేయలేదు కూడా. ఇది ముమ్మాటికి నిజం. దేవుడు రెండు చేతులు, కాళ్లకు బదులు ఒక్కొక్కటి ఇస్తే ఎలా ఉంటుందో ఓసారి ఆలోచించండి! మనుష్యులకు ప్రస్తుతమున్న అవయవాలు అన్నీ అవసరమే. అందుకే భవిష్యత్తు ఎరిగిన దేవుడు ముందుగానే ఆయన అరచేతిలో మనల్ని చెక్కుకున్నారని, నిర్మించారని బైబిలు సాక్ష్యమిస్తుంది. అలా వ్రాయబడిన ఏకైక గ్రంథం బైబిల్.

**★ దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను.**

**★ ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను ఈ అవయవములన్నిటికి ఒక్కటే పని యేలాగు ఉండదో..**

చూచారుగా దేవుని ప్రణాళిక. మనకు ఉపయోగపడే విధంగా ఏర్పరచిన అవయవాలు శరీరధారులమైన మనకే అవసరం. అంతేగాని నాస్తికులు (దేవుని నమ్మని వారు) అన్నట్లు ఆత్మయైన దేవునికి కూడా ఉండాలంటారా? లేక మనిషిలాంటి వారు దేవుని దగ్గరా ఉండాలంటారా? వారే చెప్పాలి. ఐతే మాదొక ప్రశ్న! మనిషి తానంతకముందు చూడని ఎన్నో ఆవిష్కరణలను యంత్రాల రూపాన తయారుచేసాడు. ఆయా రూపాలను వాటిని చేయకమునుపు ఎక్కడచూచాడు?

**లోకోక్తి :** ఇతరులకు ఎంత సహాయం చేసావో లెక్కించకపోవటమే నీలో ఉన్న గొప్ప లక్షణం - గాంధీ

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C — Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

సం॥ చందా ₹ 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు సంప్రదించండి. మీరలా చేయుట వల్ల మొసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

ఫోన్స్: 9490266640, 9346960601.




# బోధకుల భాష హాస్యాస్పదం !

❑ అనుకరణలతో భాష ఖూనీ!! ❑ మాట్లాడేది తెలుగు వారేనా? ❑ తెలుగులో వారు పలికే పదాల ఉచ్ఛారణ అలాగే ఉంటుందా?

తెలుగు మరియు బోధకుల తెగులు ... కాదు కాదు తెలుగు!

మచ్చుకు కొన్ని.. వారిని నిలబెట్టి ప్రశ్నించండి... దేవుని తీర్పులోనికి తీసుకురండి!

| తెలుగు పదాలు | బోధకుల భాషలో తెగులు |
|---|---|
| 1. తండ్రీ | త్తండ్ర్డీ |
| 2. కుమారుడు | క్కుమ్మార్రుడ్డు |
| 3. అనేకుల | అన్నేక్కుల |
| 4. చూచేది/ చూసేది | చ్ఛూస్సేది / చ్ఛూచ్ఛేది |
| 5. కుటుంబము | క్కుట్టుంబము |
| 6. అంటూ ఉంటారు | అన్ట్టూ ఉన్టుంట్టారు |
| 7. సమయాన్ని బట్టి | స్సమయ్యాన్ని బ్బట్టి |
| 8. ఆశీర్వాదాలు | ఆశ్శీర్వాద్దాలు |

ఇలా అనేక తెలుగు పదాలను వీరిష్టమొచ్చినట్లు ఖూనీ చేసేస్తుండుట వింటున్నాం... చూస్తున్నాం. వీరేమైనా ఇంగ్లీషు వారా అంటే కాదు.. తెలుగు వారే. ఇటువంటి భాష క్రైస్తవంలోకి ఎలా వచ్చిందంటే... మునుపటి తరం వారేననుట సత్యదూరం కాదు.విదేశీయులు తెలుగు నేర్చుకొని మాట్లాడుట చూచి, వారి డబ్బులతో సేవలు మొదలుపెట్టిన ముందు తరం వారే ఇందుకు కారణం. వారిని అనుకరించేవారిగా తరువాతి తరంవారు నిలిచారు. అలా అలా ఇట్టి దౌర్భాగ్యం క్రైస్తవంలోకి చొచ్చుకొచ్చింది. దాన్ని ఖండించాల్సిన అవసరత కనీసం ఇప్పటి తరం వారిపై ఉంది. క్రైస్తవేతరులెందరో మీ బోధకులు అలా మాట్లాడతారెందుకు? అని ప్రశ్నిస్తూ ఎగతాళి చేస్తుంటారన్నది రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినగలుగుతున్నాం... చూడగలుగుతున్నాం. ఇకపై అట్టి బోధకుల ఫోటోలతో బాటు వారి బోధలను ప్రచురించ సంకల్పించాం. పాఠకులూ... మీ దృష్టిలో ఉన్న అట్టి వారిని గురించి తెలపండి. క్రైస్తవనాడు ద్వారా దేవుని సేవలో మీరు పాలివారవండి.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలను అడ్డుపెట్టుకుని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు గనుక వాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థం లేని అపార్ధాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు. అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజ మందిరంలో భోదిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నాడు. ఈ చేయి పడిపోయిన వాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చెయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్ళ వైపు ఒకసారి చూపి, ఆ చేయి పడిపోయిన వాడితో 'నీ చేయి చాపు' అని అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగలో తొక్కుతున్నాడు గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టాలి.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్ళు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకం వుంది.

**నిరీక్షణ**

— ఇదీ అడ్రసు —

*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# క్రొత్త మనస్సు నీకు వచ్చును

(గత సంచిక తరువాయి....)

దేవుడు అతనిలోనుండి పాత మనస్సును తొలగించి అతనికి క్రొత్త మనస్సు అనుగ్రహించెను. మనము నూతన పరచబడుటకు దేవుడు కోరుచున్నాడు. మనకు అప్పగించు భాధ్యతలను పొందుటకు మునపే మనకు ఒక క్రొత్త మనస్సు అవసరం. మన స్వభావము నూతన పరచబడకుండా విలువైనవి మనం పొందుకున్నప్పటికి వాటిని మనము దైవస్వభావముతో వినియోగించలేము. దేవుని స్వభావము ఎంత ఉన్నమైనది!

మనలను శుద్ధిచేసిన తదుపరి మాత్రమే ఆయన మనకు విలువైన వాటిని యివ్వడానికి యిష్టపడుచున్నాడు. దేవుడు అనుగ్రహించు మనస్సు ఆయన చిత్తమును జరిగించుటకు మనలను ప్రేరేపించును.

లేఖనమేమి చెప్పుచున్నది *నూతన హృదయము మీా కిచ్చెదను, నూతన స్వభావము మీాకు కలుగజేసెదను, రాతిగుండె మీాలోనుండి తీసి వేసి మాంసపు గుండెను మీాకిచ్చెదను. నా ఆత్మను మీాయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను. (యెహె 36:26,27)*

ప్రభువైన క్రీస్తు మారుమనస్సు పొందుటను గూర్చి భోదించారు. మారుమనస్సు అనగా మనము క్రీస్తునొద్దకు తేబడినప్పుడు కల్గియున్న మనస్సును విడచి ప్రతిగా పొందవలసిన పరిశుద్ధమైన దేవుని మనస్సే కదా! అవును ప్రభువు మన అంతరంగమునందు సత్యముతో కూడిన మనస్సును నూతనముగా పుట్టించును. నీవు మారుమనస్సుపొంది, ఒక శుద్ధ హృదయము కల్గియున్నయెడల దేవుడు నీలో నివసించును. *కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవునివలననైనవి; (2 కొరింథి 5:17)* మనలో పాత వ్యక్తి యొక్క స్వభావము చనిపోయినప్పుడు మాత్రమే మనము మరొక నూతన సృష్టిగా దేవునిచే మార్చబడుచున్నాము. మన సొంత చిత్తము చనిపోకుండా దేవుని చిత్తమును జరిగించలేము, అట్టిది అసాధ్యము. పైకి ఇతరులకు కనుబడు విధముగానుండు పాపములను మనము విడిచి భక్తిగలవారిగా మెలుగుచునుండవచ్చు. అయితే చిక్కులుబెట్టు హృదయపుగర్వము, చెడుతనము, దురాశ, అవిధేయత, ఉన్నతస్థితి వలన కలుగు అతిశయము, డంబము కొనిసార్లు దేవుని మనస్సును మనము కోల్పోవునట్లు చేయును. ఆసంధర్భాలు దేవుని ఆత్మ మనలను విడిచిపోవునట్లు చేయును. అంతేకాక తుదకు దురాత్మచేత మనము నడిపించబడు స్థితి ఏర్పడవచ్చును. ఖచ్చిత్తముగా సౌలు జీవితంలో కూడా యిటువంటి పరిస్థితి ఏర్పడెను.

సౌలు కేవలం రెండు సంవత్సరములు మాత్రమే దేవుని మనస్సు, దేవుని ఆత్మచేత నడిపించబడెను. అతడు అమాలేకీయులను హతము చేయు విషయములో దేవుని ఆజ్ఞను గైనకపోవుటవలన, దేవునికి అవిధేయుడగుట వలన దేవుని ఆత్మ అతనిని విడిచిపోగా, దేవుని యొద్దనుండియే దురాత్మ ఒకటి వచ్చి అతనిని ఆవరించెను. ఆ దురాత్మచేతనే అతని బ్రదుకు దినములన్నియు నడిపించబడెను. వాస్తవముగా సౌలు రాజ్యమును ఇశ్రాయేలీయుల మీాద సదాకాలము స్థిరపరచుటకు దేవుడు తలచియుండెను, అయితే దేవుని చిత్తానుసారమైన మనస్సు సౌలు కోల్పోయినప్పుడు సౌలును ఇశ్రాయేలీయుల మీాద రాజుగా నిర్ణయించినందుకు దేవుడు పశ్చాత్తాప పడెను. తుదకు రాజుగా నుండకుండ సౌలును దేవుడు విసర్జించెను. తిరిగి వేరొక వ్యక్తిని అనగా దేవుని చిత్తానుసారమైన మనస్సు గలవానిని కనుగొన వలసివచ్చెను. క్రీస్తు మన యొద్దనుండి కోరుచున్న దేమి? అర్పణలు, కానుకలు మాత్రమేనా? మనలో పాతవి ఎప్పుడు గతియించును, ప్రాచీనస్వభావము సిలువ వేయబడు సమయమెప్పుడు వచ్చును. ప్రభువు తన యొద్దకు వచ్చిన ప్రతివారును నూతన పరచబడవలెనని ఆశిస్తున్నారు. మన అంతరంగస్వభావము మారులేనిదైయుండగా క్రీస్తును గూర్చి ఎటువంటి సత్యము మనలోనుండి బయటకు వెళ్ళగలదు?. వినయముతో కూడిన నీతి మనలో స్థాపించబడునా?. మార్పుచెందిన అంతరంగము క్రీస్తునకు ఒక విలువైన కానుక. పాత స్వభావమును విసర్జించి క్రీస్తుపోలికగా మార్పుచెందుదముగాక!



బ్రదర్ జె. ఫిలిప్

మీ ఉత్తరాలు పంపించాల్సిన చిరునామా
**క్రైస్తవనాడు**
**పోస్ట్‌బాక్స్ నెం. : 2, విశాఖపట్నం - 530 040.**

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# ఫిబ్రవరి ప్రాముఖ్యత.. నాడు!



**ఫిబ్రవరి 3**

➤ క్రీ.శ.1468లో అచ్చుయంత్రాన్ని కనిపెట్టిన జాన్ గూటన్‌బర్గ్ జననం.

➤ క్రీ.శ. 1925లో బాంబే వి.టి. స్టేషన్ – కుర్లా నడుమ (సుమారు 9.5 మైళ్లు) మొట్టమొదటి ఎలక్ట్రిక్ రైలు నడిచింది.

**ఫిబ్రవరి 4**

➤ క్రీ.శ. 1789లో అమెరికా తొలి అధ్యక్షుడిగా జార్జి వాషింగ్టన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యాడు. ఏప్రిల్ 30న న్యూయార్క్ ఫెడరల్ హాల్‌లో ప్రమాణస్వీకారం చేశాడు.

➤ క్రీ.శ. 1990లో కేరళలోని ఎర్నాకుళం జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా ప్రకటించారు.

**ఫిబ్రవరి 5**

➤ క్రీ.శ. 1937లో మేటి హాస్యనటుడు చార్లీచాప్లిన్ తొలి టాకీ 'మోడరన్ టైమ్స్' విడుదలైంది. అయితే అది పూర్తిస్థాయి టాకీ చిత్రం కాదు. మొదటి నుండి చివరి దాకా రేడియోలో వచ్చే మాటలూ, ట్రాఫిక్ శబ్దాలూ మాత్రమే వినిపిస్తాయి. పాత్రలు మాట్లాడవు.

**ఫిబ్రవరి 6**

➤ క్రీ.శ. 1804లో ప్రాణవాయువైన ఆక్సిజన్, హైడ్రోక్లోరికామ్లాన్నీ కనుగొన్న రసాయన శాస్త్రవేత్త జోసఫ్ ప్రీస్ట్‌లీ మరణం. లాఫింగ్ గ్యాస్ (నైట్రస్ ఆక్సైడ్– దీన్ని పీలిస్తే ఎంత ఆపుకొన్నా నవ్వు వచ్చేస్తుంది) పెన్సిల్ రాతల్ని చెరపడానికి ఉపయోగించే రబ్బర్‌లనూ కనిపెట్టిందీ ఈయనే.

➤ క్రీ.శ. 1900లో ద హేగ్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ కోర్టును స్థాపించారు.

**ఫిబ్రవరి 10**

➤ క్రీ.శ. 1258లో బాగ్దాద్‌ను ముట్టడించిన మంగోలులు ఆ నగరాన్ని దోచుకుని తగలబెట్టారు. ఆ దాడిలో దాదాపు ఎనిమిది లక్షల మంది మరణించారని అంచనా.

➤ క్రీ.శ. 1931లో న్యూఢిల్లీని భారత రాజధానిగా ప్రకటించారు.

# జయించండి!



–వై. ఎల్. రవిరాజు

ప్రపంచములో నేటి వరకు ఎందరో లోకాన్ని జయించుటకు ప్రయత్నించారని, కొందరు ఆ విషయంలో సఫలీకృతులైనట్లును చరిత్రలో విన్నాం, చదివాం.ప్రపంచాన్ని సంపూర్ణంగా ఎవరూ జయించలేదు. ప్రయత్నించి భంగపడినవారే ఎక్కువ. వారిలో ముఖ్యంగా విన్పడే పేరు 'అలెగ్జాండార్ ది గ్రేట్ '. ఈయన లోకాన్ని జయించడానికి తన జీవితకాలాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడాడు. ఆయన జయించిన రాజ్యాలన్ని హింస ద్వారానే తప్ప శాంతియుతంగా జరగలేదన్నది చరిత్ర చెప్పిన సత్యం. రాజ్యాలపై యుద్దాలు ప్రకటించి, ఆ రాజ్యాధికారులను మట్టుపెట్టడం లేక లోపరచుకోవడం వంటి చర్యలకు పూనుకొనేవాడు. ఆయన లోకాన్ని జయించుటకు ఎన్నుకొన్న మార్గం... హింస. ఆయన లోకాన్ని జయించానని అనుకున్నాడే గాని కడకు ఏం కొల్పోయాడో ఆయన మరణించే సమయంలోనే తెలుసుకునట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. 'లోకంలో ఎన్ని సాధించినా చివరకు ఏం తీసుకువెళ్ళలేమని అర్థం చేసుకున్నాడు'. చనిపోయిన చివరి క్షణంలో తెలుసుకున్న ఆ సత్యాన్ని ఆయన జీవించినంత కాలం ఎందుకు తెలుసుకోలేకపోయాడని ఆలోచిస్తే.. అప్పటివరకు ప్రపంచ చక్రవర్తిని కావాలన్న స్వార్థపూరిత ఆలోచనలతో ఉన్న తన ఆశయమేనన్నది గమనించగలం. ఆ స్వార్థపూరిత ఆశయమే నిత్య సత్యాన్ని తెలుసుకోకుండా చేసింది. ఆయనే కాదుగాని లోకంలో ఎందరో ఘనులుగా పేరొందిన వారి జీవితాలు కూడా చివరి క్షణాలలో దుర్భరంగా మారాయని చరిత్రను బట్టి మనం తెలుసుకుంటున్నాం. వారి జీవితాలు ఆరంభంలో బాగుండి ముగింపులో అలా ఎందుకు మార్పుచెందాయంటే.. వారి ఆలోచన ధోరణి సరిగాలేదనే చెప్పాలి. కీడు ద్వారా లోకాన్ని జయించాలని అనుకున్నారు. అందువల్ల చివరకు వారే లేకుండా పోయారు. వారే కాదు గాని అట్టివారందరిలోనూ కీడును జొప్పించి దేవునికి దూరంచేసి నాశనాపాత్రులుగా మారుస్తున్నది సాతాను. ఈ విషయాన్ని బైబిలు స్పష్టీకరిస్తుంది. మొదటి శాతాబ్దంలో యేసుక్రీస్తును తన వలలో వేసుకొనుటకు సాతాను ఎంతగానో ప్రయత్నించినట్లు బైబిల్లో చదువగలం. యేసుక్రీస్తు తన శిష్యులకు సాతానును 'ఈ లోకాధికారి' అని చెప్పారు. సాతాను తన తంత్రంలో పడిన అనేకులచే కీడువలన ఈ లోకాధికారాన్ని జయించానని భ్రమింపచేసింది. కాని ఆ భ్రమ స్వల్పకాలమే. యేసుక్రీస్తు మాత్రం తన ప్రేమతో లోకానికి రక్షణ (మేలు) కల్గించి సర్వాధికారియైనారు. ఇది శాశ్వత కాలం నిలిచేది. అందుక్కారణం ఆయన జీవించిన నిస్వార్థపూరితమైన జీవన విధానమే. దాన్నే సాక్ష్యంగా నాడున్న చరిత్రకారులు వ్రాసారు. అప్పటివరకున్న మనుష్యులకు తెలియని ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెప్పారు. దేవునిని సులువుగా ఎలా తెలుసుకోవాలో తెలియజేసారు. తద్వారా దేవుని పని ఏ విధంగా చేయాలో లోకానికి చూపారు. దేవుని ప్రేమను, కరుణను, దయను యేసుక్రీస్తు జీవితంలో అగుపరచారు. అది ఆయన లోకాన్ని ప్రేమతో జయించుటకు చూపిన మార్గము. అందువల్లే ఆయన దేవుని కుమారునిగా అనేకులచే పూజింపబడుతున్నారు. ఆయన తదనంతరం శిష్యులు కూడా యేసుక్రీస్తు మార్గంలోనే నడిచారు.. క్రైస్తవులుగా క్రీస్తును ధరింపజేసుకున్నారు. 'క్రైస్తవులు' అన్న సుందర నామధారణ నేటికీ ఏనాటికైనా ఉంటుంది. ఎందుకంటే అది శాశ్వతమైనది గాబట్టి. ఆనాటి యేసు శిష్యులు కీడుకు ప్రతిగా మేలునే చేసారు. తద్వారా లోకంలో మహిమపరచబడ్డారు. మరి నేటి లోకం సంగతి....

ప్రేమించువారు తగ్గిపోతున్నారు, ద్వేషించువారు అధికమౌతున్నారు. మేలుకు ప్రతిగా కీడుకై పరుగులు పెడుతూ మిత్ర, శత్రుదేశాలంటూ వేరువేరుగా బ్రతుకుతున్నారు. వాటిలో అధికంగా క్రైస్తవదేశాలే ఉండుట శోచనీయం. అట్టి దేశాలకు దేవుడు ఏమైనా అర్థమైయ్యారా అంటే... దేవుడు పూజకు పాత్రుడైనాడేమో గాని ఆయనను తెలుసుకొనుటకు వివేకం చూపకపోవుట ఎంతో బాధాకరం. ఇది ముమ్మాటికీ దేవునికి వ్యతిరేకం. దేవుడు 'నన్ను పూజించండి' అని అనలేదు గాని 'ఆయన ప్రేమను ఎదుటివారికి పంచండి' అని కోరారు. మనదేశంలో, మన రాష్ట్రంలో అంతెందుకు మనం నివసించే చోట్లోనే శత్రువులు, స్నేహితులు ఉంటారు. కొంతమందికైతే మిత్రుల కంటే శత్రువులే అధికమన్నది మనం వింటున్న సంగతే. శత్రువులు ఎలా ఏర్పడతారు? మనం ప్రేమించుటకు బదులు అసూయపడుటవలనో లేక మన యెడల తప్పుచెస్తేనే కదా. దేవుడు నీ శత్రువుని కూడా ప్రేమించమన్నారు. మరి ఆయన మాటకు విలువివ్వాలా? వద్దా? అన్నది ఓ సారి ఎవరికి వారే పరీక్షించుకోవాలి. దేవుని నామాన్ని కలిగియున్న మనం ఆయన అడుగుజాడల్లో నడవాలంటే ఆయన మనకు అనుగ్రహించిన మేలును (రక్షణను) మన పొరుగువారికి పంచాలి. తద్వారా వారు కూడా మేలుకే గాని కీడుకి ప్రాముఖ్యతనివ్వరు. లోకంలో మన వంతు దేవుని సేవను చేస్తుంటే అదే మేలుగా మారి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

★ **కీడువలన జయింపక, మేలు చేత కీడును జయించుము.**

కీడువలన ఎందరో లోకాన్ని జయించారనుకున్నారు.. గాని నిలువలేకపోయారు. అందుకే దేవుడు ముందు మేలు చేత కీడును జయించమన్నారు. తద్వారా దేనినైనా జయించడమే కాకుండా మీ జీవితాలు భావితరాలకు మార్గదర్శకాలుగా ఉంటాయన్నారు. కీడు వలన వచ్చే నింద శాశ్వతకాలం ఉంటుంది. అలాగే మేలు వల్ల వచ్చే మహిమ కూడా శాశ్వత కాలమే ఉంటుంది. అది అందరి జీవితాల్లోను వారి నడవడికమీదే ఆధారపడి ఉంటుంది. కీడుకై వెంపర్లాడక మేలు చేయుటకై ఒక అడుగు ముందుకు వేయండి.. మిగతా తొంభైతొమ్మిది అడుగులు దేవుడే మన దగ్గరకు వేసి సంపూర్తి చేస్తారు. అట్టి దేవుని మనం కలిగియున్నాం.. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**లోకోక్తులు:**

ఎదుటి భాదల పట్ల నిర్లిప్తంగా ఉండే వాడు హీనుడు - కార్ల్‌మార్క్స్

వ్యక్తిగా ప్రతిఒక్కరిని మనం గౌరవించాల్సిందే కానీ ఎవర్నీ ఆరాధించకూడదు. -ఐన్‌స్టీన్

తాను సర్వజ్ఞుడినని విర్రవీగేవాడే అందరికన్నా మూర్ఖుడు. - నెహ్రూ

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును–బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును–బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

**వధువు కావలెను**

పద్మసాలీ నుంచి కన్వర్టయిన క్రిస్టియన్ యువకునికి వధువు కావలెను.

గుంపిన రామకృష్ణ , వయస్సు : 26 సంవత్సరాలు, కంప్యూటర్ టెక్నీషన్. గాజువాకలో సొంతయిల్లు, హెచ్.బి.కోలని,విశాఖ–22లో ఆర్.కె. కంప్యూటర్స్ అన్న పేరుగల కంప్యూటర్ రిపేరు షాపు కలదు.

సంప్రదించండి : జి. విష్ణుమూర్తి, 65–6–229, ములగాడ హౌసింగ్ కోలని, ఆర్.టి.సి. డిపో దగ్గర గాజువాక విశాఖపట్నం. ఫోన్స్ : 9849724094 / 9885669165



ఆరార్కే మూర్తి - ఛైర్మన్
RRK'S SPIRITUAL AND CHARITABLE TRUST

మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి. 1 కొరింథీ 15:58

ప్రియమైన పాఠకులకు,
యేసు నామమున శుభములు.

దేవుడు నాకిచ్చిన దర్శనమును బట్టి 2010 సంవత్సరం సెప్టెంబర్ 28 వ తేదీన **ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్** స్థాపించటం జరిగింది. ఈ సంస్థ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని మా ఆశ. అంతే గాక సమాజానికి శ్రేయస్కరమైన దాన ధర్మ కార్యక్రమాలతో పేదపిల్లలకు, విధవరాండ్రకు, వృద్ధులకు సహాయపడాలని మా కోరిక. ఈ సంస్థకు మేనేజింగ్ ట్రస్టీగా నా కుమారుడు రాయసం పృధ్వీరాజ్ సేవచేస్తున్నాడు. ఇంకా కొందరు సభ్యులు ట్రస్టీలుగా పనిచేస్తున్నారు. గనుక ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాల కోసం మీ అనుదిన ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను. ప్రేరేపించబడిన వారు మీ విరాళములను యం.ఓ. ద్వారా, చెక్‌లు ద్వారా, డిడి ద్వారా గానీ ఈ క్రింది చిరునామాకు మాత్రమే పంపించగలరు.

దైవాశీస్సులు
క్రీస్తు నందు మీ - ఆరార్కే మూర్తి.

*గమనిక* : ఆరార్కే గారి ట్రస్ట్‌కు, విజయవాడ నుండి ప్రచురింపబడుచున్న స్పందన ఆధ్యాత్మిక మాస పత్రికకు గానీ, సేవియర్స్ హార్వెస్ట్ మినిస్ట్రీస్‌కు గానీ ఎటువంటి సంబంధము లేదు.

email: acharyarrk@yahoo.com
website: www.acharyarrk.com

ఆరార్కేస స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్

भारतीय स्टेट बैंक State Bank of India With you - all the way
రామంతా పూర్ బ్రాంచ్,
హైదరాబాద్ - 13 ట్రస్ట్ అకౌంట్.
Trust A/C No. 314 813 56855

చిరునామా : 210, ఫేస్ 2, రాధాదేవి అపార్ట్‌మెంట్స్ నెహ్రూ నగర్, రామంతాపూర్, హైదరాబాద్ - 13
ల్యాండ్ లైన్ : 040 - 27030205 సెల్ నెం : 98859 21360, 8121713172.

## 'కుటుంబపాలన'లో మగ్గుతున్న 'సంఘాలు'


బాప్టిస్ట్ మిషనరీలు అప్పగించి వెళ్లిన సేవలు ఎక్కడ ఆగాయి? ఎక్కడ సాగుతున్నాయి? ఆస్తులు ఎక్కడ అమ్మారు? ఎక్కడ నిలబెట్టారు? సేవంటే ఆస్తులు కొనడమా లేక అమ్మడమా?

ఆస్తులు కోసం వెంపర్లాడుతున్న వారి కుటుంబాలకు మంచి సాక్ష్యం ఉందా? ఆయా కుటుంబీకులకు దేవునివాక్యంపై పట్టుందా? కుటుంబాల నీడనే ఉన్న సంఘాల్లో కుటుంబ పాలనే సాగుతోందా? ఆధిపత్య పోరులోనే సంఘాధ్యక్షులు, నాయకులు తలమునకలౌతున్నారా? ఇలా ఎన్నో... ఎన్నెన్నో ప్రశ్నలు విశ్వాసుల్లో గలిబిలికి కారణమౌతున్నాయి. ఇంతకూ దేవుని సేవంటే ఏంటి? వీటన్నిటికి జవాబు?

తదుపరి క్రైస్తవనాడుల్లో చదవండి!

**టిప్స్**

- ※ నూనెలో కొద్దిగా రాళ్ళఉప్పు వేసి.. ఆ తర్వాత అప్పడాలు వేయించండి ఇలా చేస్తే.. అవి నూనె ఎక్కువగా పీల్చుకోవు.
- ※ వంటకాల్లో సుగంధద్రవ్యాలను అలాగే వేయడానికి బదులు... పొడిచేసి వేస్తే పదార్థాలు మరింత కమ్మటివాసన వస్తాయి.
- ※ ఉల్లిపాయముక్కల్లో చిటికెడు పంచదార వేస్తే త్వరగా వేగుతాయి.. కూర కూడా మరింత రుచిగా ఉంటుంది.
- ※ ఆకుకూరలు వండేటప్పుడు చిటికెడు పంచదార చేర్చితే అవి రంగు కోల్పోకుండా ఉంటాయి.



# మానవ జ్ఞానానికి అందని దేవుని సృష్టి!

(గత సంచిక తరువాయి...)

**ఆదికాండం 2:7 : దేవుడైన యెహోవా నేలమట్టితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

**యోహాను 1:13 : వారు దేవునివలన పుట్టిన వారేగాని, రక్తమువలననైనను, శరీరేచ్ఛవలనైనను మానుషేచ్ఛవలనైనను పుట్టినవారు కారు.**

చివరికి మన శరీర నిర్మాణం వెనుక కూడా సృష్టికర్త అయిన దేవుడే ఉన్నాడు. ప్రతి వారి పుట్టుక వెనుక పరమాత్ముని హస్తమున్నదని మనిషి గ్రహించాలి. అంతే కాకుండా ప్రతి జన్మకు పరమార్థమున్నదని, దేవుని దయాసంకల్పం చొప్పునే, పరలోకపు తండ్రి అభీష్టతను నెరవేర్చుట కొరకు మాత్రమే ప్రతి ఒక్కరూ ఈ భూమి మీద జన్మించారని ఎరిగి ఇకనైనా దేవుని అంతర్యాన్ని ఉద్ధేశ్యాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

ఈ మధ్యకాలంలో మనకు బాగా వినపడుతున్న వార్త "యుగాంతం" అవుతుందని. అది 21 డిసెంబర్ 2012లో వస్తుందని. సర్వమానవాళి విశ్వంతో పాటుగా వినాశనానికి గురికాబోతున్నదని. అంతం జరుగుతుందని. ఐన్‌స్టీన్, నోస్ట్రడామస్ మొదలగు శాస్త్రవేత్తలు జ్యోతిష్యులు చెప్పారని. ఈ మాటను నమ్మి మీడియాలోను, పేపర్లలోనూ ప్రకటించుట ఎక్కువైపోతుంది. దాన్ని విన్న ప్రపంచం దిగ్భ్రాంతికి లోనై అనేక తర్జన భర్జనలు జరుపుటా తెలిసిందే. మరి ఈ యుగాంతం గురించి, భవిష్యత్తు గురించి సృష్టికర్త ఏం వ్రాయించారో చదవండి..

**సామెతలు 20:24 : తనకు సంభవింపబోవునది యొకడెట్లు తెలిసికొనగలడు?**

**ప్రసంగి 8:7 : సంభవింపబోవునది నరులకు తెలియదు. అది ఏలాగు సంభవించునో వారికి తెలియజేయువారెవరు?**


పై వాక్యానుసారంగా మనిషి మరుక్షణం తనకు ఏం సంభవిస్తుందో తానే తెలుసుకోలేని స్థితిలో ఉన్నాడు. అలాంటిది ఎప్పుడో రాబోయే యుగాంతం గురించి ఎలా చెప్పగలుగుతాడు? చెప్పలేడు. కాలాన్ని ప్రకృతిని కలిగించిన దేవుడే ఈ విశ్వవినాశనం ఎప్పుడు సంభవించునో తెలిసినవారు.అది ఆయన చెప్పరని బైబిలు చెబుతుంది. అంతేకాని మనిషికి ఎంత మాత్రం తెలియదు. మరి ఇటువంటి సందర్భం గురించి 2 వేల సం.ల క్రితం ఓ మహానుభావుడు ఏం చెప్పారో చూడండి..

**అ. కా. 1:7 కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచు కొనియున్నాడు. వాటిని తెలుసుకొనుట మీపని కాదు.**

2వేల సం.ల క్రితం భూమిమీద సశరీరునిగా జన్మించిన ఓ మహానుభావుని మాటిది. ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు భోగభాగ్యాలను ఆశించలేదు. అలాగే సంసార సుఖాలను అనుభవించాలనీ భావించలేదు. కాని ప్రజలను దేవుని చెంతకు చేర్చగలిగే దైవజ్ఞానాన్ని అందించుటలో చివరకు తన ప్రాణాన్నే సమర్పించారు. చరిత్రకే తన శకం ద్వారా ఆధారభూతుడైయ్యారు. సర్వలోకులచే శకపురుషునిగా గుర్తించబడ్డారు. ప్రపంచ చరిత్రను తన పేరున క్రీస్తు శకంగా విభజించి లెక్కింపజేసుకుంటున్న మహానుభావుడాయన. అంతే కాదు మరణించి మూడవ దినమున మరణాన్ని జయించి సమాధి గెలిచి తిరిగిలేచారు. ఆ మహానుభావుడే "యేసుక్రీస్తు". దేవుని ప్రియకుమారుడైన యేసుక్రీస్తే కాలాలు, సమయాలు, దేవుని ఆధీనంలో ఉన్నాయన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అది కేవలం దేవునికే తెలుసని కచ్చితంగా చెప్పినప్పుడు యుగ సమాప్తి గురించి మనిషి ఎలా చెప్పగలడు?

కాబట్టి మనిషి బుర్రలో నుంచి వచ్చిన మానవ జ్ఞానాన్ని ప్రక్కనపెట్టి ఇకనైనా బైబిల్ చెంతకు వచ్చి చదివి గ్రహించాల్సిన అవసరత లోకానికి ఎంతైనా ఉంది. ఇప్పటివరకు వ్రాయబడిన శాస్త్రానికి సంబంధించిన అంశాలన్నీ కూడా ఈ విశ్వం ఎలా కలిగింది. దానిని కలిగించిన దేవాదిదేవుడు ఎంత గొప్పవారోనని తెలుపుటకు చేసిన చిన్ని ప్రయత్నం మాత్రమే! దేవుని ఔన్నత్యాన్ని చాటిచెప్పే అనేక సంగతులను యేసుక్రీస్తు భూమిపై జీవించిన కాలంలో సమాజానికి తెలియజేసారు.అవన్నీ నేడు బైబిల్ అనే పరిశుద్ధ గ్రంథంగా క్రైస్తవులమైన మన చేతిలో ఉందన్నది గుర్తించండి. చదివి ధ్యానించండి. అనేకులకు తెలియపర్చండి. సమాజం బైబిల్‌ను ఒక మత గ్రంథంగా, ఒక మత పుస్తకంగా మాత్రమే చూస్తుంది. కాని బైబిల్ మత గ్రంథం కాదని, క్రైస్తవ్యం ఒక మతం కాదనిచెప్పాల్సిన బాధ్యత క్రైస్తవులైన వారందరిపై ఉందని ఎరగండి. క్రైస్తవ్యం అనేది దేవుని దగ్గరకు చేరే మార్గం.

మనిషి కలిగించిన శాస్త్రం మీద మాత్రమే ఆధారపడుట కంటే మన తండ్రి అయిన దేవుని దివ్యజ్ఞానమైన బైబిలుమీద ఆదారపడుట శ్రేష్టము. మనపై ఆయనకున్న ప్రేమను యెరిగి మన తండ్రియైన దేవాది దేవుని చెంతకు వస్తారనేదే మా ఆకాంక్ష.



బ్రదర్ ఎ. ప్రేమ్ కుమార్, శివలక్ష్మి, స్వర్ణరాజ్‌పాల్

మీ ఉత్తరాలు పంపించాల్సిన చిరునామా
**క్రైస్తవనాడు**
**పోస్ట్‌బాక్స్ నెం. : 2, విశాఖపట్నం - 530 040.**

# యేసయ్య దీవెన మహోత్సవములు

# బిరుదులు, అధికారాల పిచ్చిలో క్రైస్తవులు : బిషప్ జాన్.పి. లాజరస్





బిషప్ జాన్ పి. లాజరస్ దంపతులు







*రాజమండ్రి, జనవరి 30:* బిషప్ జాన్ పి. లాజరస్ ముఖ్య ప్రసంగీకులుగా స్థానిక రాఖ్ చర్చి క్యాంపస్‌లో సువార్త సభలు జరిగాయి. పరిసర ప్రాంతాల నుండి అనేకమంది కాపర్లు, విశ్వాసులు వేలాదిగా పాల్గొన్నారు. వేదికపై విదేశీయులున్ననూ బిషప్ జాన్ పి. లాజరస్ తెలుగులో అందరికి అర్థమయ్యే రీతిలో ప్రసంగించారు. ఈ విషయమై విశ్వాసులు, కాపర్లు ఎంతో సంతోషించారు. ఎందుకంటే.. అనేకమంది బోధకులు తెలుగు వారి మధ్యనే ఇంగ్లీషులో బోధించుట, దాన్ని తర్జుమా చేయుటకు ఇంకొకరిని వాడుకొనుట చూస్తున్నాం. ఈ వేదికపై విదేశీయులున్ననూ హాజరైన వారికి అర్థమయ్యేట్లు తెలుగులో మాట్లాడిన బిషప్ జాన్ పి. లాజరస్ ఎంతైనా అభినందనీయులని నాటి సభలో అనేకులు మాట్లాడుకొనుట విన్పించింది. బిషప్ జాన్ పి. లాజరస్ మాట్లాడుతూ క్రైస్తవుల్లో బిరుదులు, అధికారాలకు సంబంధించిన పిచ్చ ఎక్కువైపోయిందన్నారు. క్రైస్తవులకు అదెంతమాత్రం తగదన్నారు. *(ప్రసంగం సంపూర్ణ వివరాలు తదుపరి సంచికల్లో...)*

## దయ్యాలు వెళ్లగొడతాం.. పునర్జన్మల్లోకి తీసుకెళ్తాం..

అంటూ ఈ మధ్య అనేకులు బయల్దేరుతున్నారు. ఆ విషయాలు శాస్త్రీయంగా నిరూపణ కావట్లేదు! కాబట్టి అలా చెబుతూ అనేకులను ఆకట్టుకొంటున్న వారందరూ స్వకీర్తికై ప్రాకులాడేవారేనా? అట్టివారిలో కొందరు ఆధ్యాత్మికతను జోడించి మట్లాడుటా వింటున్నాం.. చూస్తున్నాం. అందులో కొందరు పాస్టర్లూ ఉండుట కడుశోచనీయం. శాస్త్రీయంగా నిరూపణకాని ఆ విషయాలను గురించి ఎన్నో విషయాలను శాస్త్రీయంగా వివరించి చెప్పిన బైబిల్ వెలుగులో బ్రదర్ వైకెయార్ వివరణ క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం. *మార్చి సంచిక నుంచి...*

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ మానవ మెదడులో 70 ఏళ్లకాలంలో కోటి కోట్ల బిట్స్ సమాచారం నిల్వచేయొచ్చు. ఇది ఐదు లక్షల బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియాలకు సమానం.

❖ ఆడవాళ్లతో పోల్చితే మగవాళ్లు చిన్న అక్షరాలను బాగా చదవగలరు. పురుషులకంటే స్త్రీలు చిన్న శబ్దాలను బాగా వినగలరు.

❖ అమెరికా అధ్యక్షుల్లో గడ్డం ఉన్నవారంతా రిపబ్లికన్‌లే.

❖ కిల్లర్‌వేల్ నీటి ఉపరితలానికి వచ్చినప్పుడు దాని గుండె నిమిషానికి 60 సార్లు కొట్టుకుంటుంది. అదే అడుగుభాగాన ఆ రేటు నిమిషానికి 30.

❖ పందుల శరీరనిర్మాణం దృష్ట్యా అవి తల పూర్తిగా పైకెత్తి చూడడం అసాధ్యం.





❖ 'తనను తాను ఓ నాయకుడిగా భావించుకునే దురహంకార పూరిత దుందుడుకు పిల్లాడు'.... హిట్లర్ మూడో తరగతి చదువుతున్నప్పుడు అతని గురించి టీచర్ ఇచ్చిన రిపోర్ట్ ఇది.

❖ కుడిచేతి వాటం వాళ్ల కన్నా ఎడమచేతి వాటం వారు క్రీడల్లో చురుగ్గా ఉంటారు.

❖ పూర్తి గుడ్డిదైపోయిన ఊసరవెల్లి కూడా తన పరిసరాల రంగులను గుర్తించగలదు.

❖ ప్రవహిస్తున్న నీటిని గొర్రెలు తాగవు.

❖ ఎలుకలు తమ సంతతిని చాలా వేగంగా పెంపొందిస్తాయి. రెండు ఎలుకలు ఏడాదిన్నరకాలంలో పదిలక్షల ఎలుకలను వృద్ధిచేస్తాయి.



❖ ఇంద్రధనస్సు ఎప్పుడూ సూర్యుడికి అభిముఖంగానే ఏర్పడుతుంది.


❖ ఏనుగు తన తొండంతో దాదాపు తొమ్మిది లీటర్ల నీటిని పట్టుకోగలదు.




## కృతజ్ఞతలు!

క్రీ.శ. 2011 క్యాలండర్లు రాష్ట్రంలోనే గాక రాష్ట్రాలు దాటి పాఠకులకు, విశ్వాసులకు, హితులకు క్రైస్తవనాడు ద్వారా ఉచిత కానుకగా అందించబడ్డాయి. అందుకు కారణమైన 'దేవునికి స్తోత్రము'. గతేడాది, ఈ సంవత్సరము సహకరించిన క్రీస్తునందున్న వీరికి మా కృతజ్ఞతలు. వీరి పరిచర్యల నిమిత్తము క్రైస్తవనాడు మరింత విస్తరించు నిమిత్తము మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోమని కోరుతూ.. మీ కోసం మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని సంతోషంతో తెలియజేస్తున్నాం. -ఎడిటర్


పాస్టర్ ఎం.ఎ.పాల్ గారు



శ్రీ కోట సుబ్బారెడ్డి గారు


శ్రీ ప్రీతం లూక్ గారు


రెవ. వి. సుకుమార్ గారు


'సంఘమిత్ర' ఆర్.ఎస్.జాన్ గారు


శ్రీ టి.డి.ఎస్. కుమార్ గారు


బ్రదర్ జి.అబ్రహాము గారు


బ్రదర్ జి. బాబు గారు


బ్రదర్ జి. కృపా ప్రసాద్ గారు


బ్రదర్ సుబ్బారావు గారు


బ్రదర్ శ్రీనివాస్ గారు

## రెవ.డా. జోసఫ్ కిషోర్
### ముఖ్య ప్రసంగీకులుగా
## బొబ్బిలి సెంటినరీ బాప్టిస్టు సంఘ వేడుకలు



(వివరాలు వచ్చే సంచికలో....)

### యలమంచిలి సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆదివారం ఆరాధనలో విశాఖ కల్వరి బాప్టిస్ట్ సంఘ కాపరి డేవిడ్ విక్టర్

*యలమంచిలి, జనవరి 30:* రెవ.డేవిడ్ విక్టర్ మాట్లాడుతూ తన 25వ పెళ్ళి రోజు మీ సంఘంలో దేవుని వాక్యం పంచుకొనుట ప్రభువు కృపేనని సంతోషంగా చెప్పారు.


కూర్చున్న వారిలో మధ్యన రెవ.డేవిడ్ విక్టర్, మాట్లాడుతున్న వారు సంఘపెద్ద టి.డి.యస్. కుమార్

# విశాఖలో ఉజ్జీవం సభలు




*విశాఖ, జనవరి 19:* రెవ. ఆర్. ప్రవీణ్, షారోన్ దంపతులు కల్వరి మినిస్ట్రీస్ తరుపున 'ఉజ్జీవం' సభలు స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జరిపారు. ఏర్పాట్లను పోతినమల్లయ్యపాలెంలో గల తిమోథి పర్యవేక్షించారు. ఈయన లవ్–ఎన్–కేర్ మినిస్ట్రీస్ అధినేతయైన పాస్టర్ పి. యేసుపాదం బంధువు. సభలో విశ్వాసులు అనూహ్యంగా పాల్గొన్నారు. అందుకు రెవ. ఆర్. ప్రవీణ్ దంపతులే ఆశ్చర్యపోయారు. స్వస్థతలు గురించి బోధించారు. అందుకు సంబంధించిన రూమాళ్లను, నూనె సీసాలను అమ్మారు. ఈ సభలో ఆశీర్వాద్ లూక్ పర్యవేక్షణలో జరిగిన సంగీత కార్యక్రమం ఆహూతులను ఆకట్టుకుంది. బోధకు సంబంధించి అనేక తర్జన భర్జనలు హాజరైన విశ్వాసుల్లోను, కాపర్లలోను ఎన్నో చర్చలకు తావిచ్చాయి. *(సంపూర్ణ వివరాలు తదుపరి సంచికల్లో)*






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Near Balaji Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*